# 22. పౌరులు, ప్రభుత్వాలు

1. సమాచార హక్కు చట్టాన్ని ఏ సంవత్సరంలో రూపొందించారు? ( )

ఎ) 2003 బి) 2005 సి) 2007 డి) 2006

2. సమాచారం కోరుతున్న వ్యక్తి దారిద్ర్య రేఖకు దిగువన ఉంటే అతడు ఎంత రుసుం చెల్లించాలి? ( )

ఎ) రూ. 5 బి) రూ. 10 సి) ఒక రూపాయి డి) చెల్లించాల్సిన అవసరం లేదు

3. రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ అధిపతి? ( )

ఎ) రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ బి) రాష్ట్ర గవర్నర్

సి) రాష్ట్ర మానవ హక్కుల సంఘం చైర్మన్ డి) రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి

4. ప్రజా న్యాయ పీఠాలను ఎలా పిలుస్తారు? ( )

ఎ) లోక్ జంబుష్ బి) లోక్‌పాల్ సి) లోక్ అదాలత్ డి) లోకాయుక్తా

5. లోక్ అదాలత్‌ల వల్ల ప్రయోజనం? ( )

ఎ) ఉచిత న్యాయ సలహాలను అందించడం బి) ఎలాంటి కోర్టు రుసుం ఉండదు

సి) కేసులను వేగంగా పరిష్కరించడం డి) పైవన్నీ

6. లోక్ అదాలత్‌లు ఇచ్చే తీర్పును ________లు గౌరవించాలి.

7. మొదటి అప్పిలేట్ అధికారి సమాచారాన్ని అందించకపోతే ______కు ఫిర్యాదు చేయాలి.

8. ప్రజా సమాచార అధికారి ఎవరైనా సమాచారాన్ని కోరిన ______ రోజుల్లోపు సమాచారాన్ని అందించాలి.

9. భారతదేశంలో __________ తరహా ప్రజాస్వామ్యం ఉంది.

10. న్యాయ సేవల ప్రాధికార సంస్థ (సవరణ) చట్టం __________లో రూపొందింది.

11. లోక్ అదాలత్ అంటే ________

## సమాధానాలు

1) బి; 2) డి; 3) ఎ; 4) సి; 5) డి; 6) వాది, ప్రతి వాది;

7) రాష్ట్ర సమాచార కమిషనర్; 8) 30. 9) పార్లమెంటరీ; 10) 2002 ; 11) ప్రజాకోర్టు